తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
20 ఆగస్టు 2025
పేజీలు : 10



## ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రాధాన్యత రంగాలైన అగ్రికల్చర్, ఎంఎస్ ఎంఈ, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎన్ఆర్ఎల్ఎం, పీఎం ఈజీపి పథకాల కింద త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ వార్షిక ప్రణాళిక 2025-26 జూన్25 తో ముగిసిన తొలి ఆర్థిక త్రైమాసికం సంవత్సరానికి రూ. 4204.49 కోట్ల బడ్జెట్ కి గాను 809.25 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది వార్షిక ప్రణాళికలో 19.25 శాతం, ఎంఎస్ఎంఈ సెగ్మెంట్ కు సంబంధించి రూ. 310.30 కోట్ల బడ్జెట్ లో 90.03 కోట్ల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇది వార్షిక బడ్జెట్‌లో 29.01 శాతమని, మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ.3833.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా రూ. 623.96 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఇది వార్షిక బడ్జెట్ లో 16.28 శాతంగా నమోదైనట్లు ఆయన వివరించారు. ఆర్బీఐ ఏజీఎం గోమతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలైన జన్ సురక్ష పీఎంఎస్‌బి వై-20, పీఎం జెజెబివై - 436 ప్రీమియంతో నమోదు చేసుకుని 2 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల వ్యక్తిగత భీమా పొందడం ద్వారా జీవిత భద్రత పొందవచ్చని తెలిపారు. ఇంతవరకు బ్యాంకుల్లో ఖాతా లేనివారు జీరో ఖాతా తెరుచుకుంటే ఈ సదుపాయం పొందవచ్చని చెప్పారు. అలాగే పీఎంజెడివై ఖాతాలు పథకం ప్రారంభించి

## 'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధిస్తారా..!



◆ ఈజీఎస్‌తో వ్యవసాయ రంగానికి చేయూత
◆ రైతులకు మేలు, కూలీలకు ఉపాధి

**వనపర్తి,ఆగస్టు 19 (జనంసాక్షి):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎన్ఆర్ఈజీఎస్) వ్యవసాయానికి అనుసంధానించాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కూలీలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం సుమారు 18 ఏళ్ళుగా కొనసాగుతున్నది. అయితే అధిక పెట్టుబడులు పంటలు సాగు చేయడానికి పెట్టి సరైన దిగుబడులు రాక రైతాంగం సాగు పట్ల అసంతృప్తిగా ఉండడం పరిపాటిగా మారింది. దుక్కులు దున్నిన నాటి నుంచి పంటల నూర్పిళ్ళతో పాటు భూములను చదును చేసే పనులకు కూడా వ్యవసాయరంగంలో కూలీల అవసరమే ఎక్కువగా ఉంది. అందుకే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే కూలీలపై పెట్టే పెట్టుబడి ఖర్చు ఆదా అయి రైతులకు మేలు జరుగుతుంది. దీంతో పంటల వల్ల నష్టం తగ్గడంతో సాగు పట్ల ప్రోత్సాహం లభించి నట్లు అవుతుందని వ్యవసాయరంగ నిపుణులు భావిస్తున్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎన్నో ఏళ్ళు గా కేంద్రాన్ని కోరుతున్నాయి.

**కేంద్ర ప్రభుత్వం స్పందన కరువు...**

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 సంవ త్సరాల నుంచి కోరుతూనే ఉన్నాయి. యూపీఏతో పాటు ఎన్ డీఏ ప్రభుత్వాలు కూడా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. కూలీ లు ఎక్కువగా ఉపాధి హామీ పనులకు వెళ్ళడంతో వ్యవసాయ పను లకు కొరత ఏర్పడుతోంది. దీంతో కూలీ రేటు పెరగడంతోపాటు, వ్యవసాయ పనులు సకాలంలో పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యంత్ర పరికరాలు ఎన్ని అందుబాటులోకి వచ్చినా చాలా పనులు కూలీల ద్వారానే చేయించాల్సి ఉంటుంది. దీంతో కూలీల కొర త ఏర్పడి రైతులు అగచాట్లు పడుతున్నారు.

**యంత్ర పరికరాలున్నా కూలీలు అవసరమే..**

యంత్ర పరికరాలు ఉన్నా బురద మడిలో వరాలు,నారు తీయడం,నాటు వేయడం, కలుపుతీత, మెట్ట పంటల విత్తనాలు విత్తడం, మందులు పిచికారీ చేయడం, పత్తి తీత, వేరుశనగ కాయలు తీయడం, జొన్న, సజ్జ,మొక్క జొన్న కంకులు విరవడం, ఆరబెట్టడం లాంటి పనులెన్నో కూలీలే చేయాల్సి ఉంటుంది. దీంతో కూలీల కొరత ఏర్పడి రైతులు వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అనుసంధానిం చాలని నీతి ఆయోగ్ 2016లోనే కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎనిమిదేళ్ళు గడిచినా ప్రభుత్వం ఆ వైపు దృష్టి సారించడం లేదు. ఉపాధి హామీలో చేపట్టే పొలం పనుల ఖర్చును 75శాతం మిగతా 3లో..

### ఎరువులు ఇవ్వలేని కాంగ్రెస్

## ప్రభుత్వం గద్దె దిగాలి..

ఎరువుల కొరత తీర్చాలని సిద్దిపేట - కరీంనగర్ రాజీవ్ రహదారిపై బిఆర్ఎస్ నాయకుల మహాధర్నా



**సిద్దిపేట, ఆగస్టు 19, (జనం సాక్షి):** కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు మంచి జరుగుతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులని ముంచేస్తున్నట్లు, ఎరువుల కొరత తో రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎరువుల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట కరీంనగర్ రాజీవ్ రహదారి చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు గంట పాటు రాజీవ్ రహదారి దిగ్బంధం చేసారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని 13 గొర్రెల మృతి



**మిడ్జిల్ ఆగస్టు 19 (జనం సాక్షి):** గుర్తుతెలియని వాహనం ఢీకొని 13 గొర్రెలు మృతి చెందిన సంఘటన బోయినపల్లి గ్రామ ంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన కేశ కృష్ణయ్య ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తన గొర్రెల దొడ్డి బురదమయం కావడంతో గొర్రెల మందను మంగళవారం తెల్లవారుజామున గ్రామం బయటకు తీసుకెళ్తుండగా బోయిన్పల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై జడ్చర్ల నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని 13 గొర్రెలు మృతి చెంది 20 గొర్రెలు గాయపడ్డాయి. బాధితుడు కన్నీరు పెడుతూ గొర్రెల మందపై ఎక్కించిన వాహనాన్ని గుర్తించి తనకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డాడు.

## డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి



**వనపర్తి క్రైమ్ ఆగస్టు19 (జనంసాక్షి):** డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా, స్కూల్ యాజ మాన్యందే బాధ్యత అని పాఠశాలల, బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ప్రైవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు,



## ఒక ఫోటో ఒక తరం చరిత్ర

**రాజాపూర్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ డాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రఫీ యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని సుమారు రెండు వందల ఏళ్ల క్రితమే తెలుసుకుని ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను, విలువలను తెలియజేసిన ఘనత ఆయనదని..అలాంటి గొప్ప వ్యక్తి ఫోటోగ్రఫీ ని ప్రపంచానికి పూర్తిగా తెలియజేసిన సందర్భంగా ప్రతీ ఏటా ఇదే రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఒక ఫోటో ఒక తరానికి చెందిన సంస్కృతి, జీవనశైలి వంటి చరిత్ర ను తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ ముస్తఫా, మండల అధ్యక్షులు శ్రీకాంత్. కోశాధికారి కె. పవన్, శివకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలి

**- ఎస్ఐ వెంకట్ రెడ్డి**

**ఉప్పునుంతల ఆగస్టు 19 (జనంసాక్షి) :**



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకట్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకునీ మండపాల ను ఏర్పాటు చేయదలచిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్ప కుండా ఈ లింక్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి వారు సూచించారు. అదేవిధంగా దరఖాస్తు చేసిన కాపీని డౌన్ లోడ్ చేసుకుని ఒక కాఫీ పోలీస్ స్టేషన్ లో సమర్పించాలి, మరొక కాపీని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మండపం దగ్గర ఉంచాలి వారు కోరారు సంబంధిత అధికారులు తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు దర ఖాస్తు చేసుకున్న కాఫీని చూపించాలి అన్నారు. అదేవిధంగా ఎక్కడ ఎలాంటి అవార్చనయ సంఘటనలు జరిగిన పోలీసులకు సమాచారం అందించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి

**- కౌన్సిలర్ చైతన్య చౌహాన్**

**జడ్చర్ల, ఆగస్టు 19 (జనంసాక్షి):**



శ్రీ పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కౌన్సిలర్ చైతన్య చౌహాన్ అమ్మవారిని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఉన్న గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకొని మంగళవారం కౌన్సిలర్ చైతన్య చౌహాన్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా చైతన్య చౌహాన్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, కొంగలి మోహన్ రాజు, కృష్ణారావు, సూర్య చౌహాన్, శేఖర్, సందీప్ తదితరులు ఉన్నారు.



# సిపిఎస్ అంతమే పి ఆర్‌టియు టీయస్ లక్ష్యం

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణచేసిన జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి):** సిపిఎస్ అంతమే లక్ష్యంగా పిఆర్‌టియు టీయస్ సంఘం పని చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు భావండ్ల వెంకటేష్, ఉద్యోగ జేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ పి రాజశేఖర్ రావు లు హాజరై మద్దతు తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగ స్థులకు ఆశనిపాతంగా మారి నటువంటిటువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు టీఎస్ పూనుకుందని, దానిలో భాగంగానే రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు తలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన మహాధర్నా పోస్టర్‌ను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు.



ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎస్‌ను సంపూర్ణంగా అంతం చేసి ఓపిఎస్‌ను తీసుకొచ్చే బాధ్యత పిఆర్‌టియు సంఘం తీసుకుందని,ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై, ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు మహాదర్నాకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. మహాధర్నాను విజయవంతం చేయాలని తెలియజేయడం కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, తుమ్మల సురేందర్ రెడ్డి, సంఘం నాయకులకులు సభావత్ బిచ్చ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు బల్మూరు రామచంద్రరావు, 20 మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ప్రకటించాలి

**– ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు**

**ఊర్కొండ ఆగస్టు 19 (జనం సాక్షి)**



ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000 క్రమబద్ధీకరణ వేతనం నిర్ణయించాలని అలాగే అర్హులైన వారికి ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహిం చినా స్పందించలేదని ఇకనైనా వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18 వేలకు పెంచి క్రమబద్ధీకరించిన వేతనం నిర్ణయించాలని, పారితోషికం లేని అదనపు పనులను ఆశాలతో చేయించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ప్రభావతి, భాగ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తా

**పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

**మండల కేంద్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ**

**గుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు రూ.12 లక్షలతో**

**అంగన్వాడి భవనాలు మంజూరు**



**ఊర్కొండ, ఆగస్టు 19 (జనం సాక్షి)** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంమనీ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఊర్కొండ పేట శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ,పాలకమండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ,రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఇది కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని తెలిపారు. మా పాలనలో ఎవరూ ఆకలితో ఉండరని, ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరుస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, 1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు.

ఇప్పటికే గుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరు కావడం జరిగిందని చెప్పారు. కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు. మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఎమ్మార్వో యూసుఫ్ అలీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కౌడిపల్లి ఆగస్టు 19 (జనంసాక్షి)**
మంగళవారం కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలి ంచి అనంతరం ఊరి చెరువు అలుగును నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబ ంధిత తాసిల్దార్‌తో కలిసి కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని తెలిపారు. పురాతన ఇండ్లలో నివసి ంచే వారిని ముందే గుర్తించడం జరిగిందని ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటూ వారికి పునరావాసం కల్పించడం జరిగింది అన్నారు. ఊరి చెరువు ను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచన చేశారు. సింగూర్ నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, సింగూర్ నీటి మట్టం పెరుగుతుందని సింగూరు ప్రాజెక్టు నుండి 43 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగింద న్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణ, ఆర్ఐ శ్రీహరి, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 19 (జనం సాక్షి) :**
మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నేడు (బుధవారం) జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్, సీనియర్ నాయకుడు సీజే బెనహర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యంగా సాంకేతిక రంగంలో దేశం ముందుకు వెళుతున్నదంటే అది రాజీవ్ గాంధీ వేసిన పునాదులేనని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రాజీవ్ గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని కోరారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు స్థానిక అశోక్ టాకీస్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరుగుతుందని, అదేవిధంగా 11 గంటలకు పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.




# ‘ఉపాధి’ని వ్యవసాయానికి అనుసంధానిస్తారా.. !

రైతులు, 25శాతం ప్రభుత్వం భరించేలా సాగు పనులను ఉపాధి హామీలో చేర్చాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం పట్టించుకోకపోవడంతో రైతులకు పాట్లు తప్పడం లేదు.

**కూలీలకు పెరిగిన డిమాండ్**

ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ప్రస్తుతం వరినాట్లు, వరిలో, మెట్ట పంటల్లో కలుపు తీయడం, పత్తి తీత తదితర పనులకోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూలీల కొరత ఏర్పడింది. రోజుకు కూలీకి రూ.500 నుంచి రూ.600 ఇస్తేనే పనులకు వచ్చే పరిస్థితి ఉంది. అలా ఇచ్చినా కూలీలు దొరక్కపోవడంతో రైతులు కొన్ని సందర్భాల్లో రవాణా చార్జీలు భరించి దూర ప్రాంతాల నుంచి కూలీలను తరలిస్తున్నారు.

**50 శాతం ఖర్చు భరించేలా అనుసంధానం చేయాలి**

పొలం పనులకు అయ్యే ఖర్చులో 50శాతం రైతు భరించేలా, 50శాతం ఉపాధి హామీలో ప్రభుత్వం చెల్లించేలా వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీని అనుసంధానం చేయడం వల్ల రైతులకు కొంత ఖర్చు కలిసి రావడంతో పాటు, కూలీలకు ఉపాధి కలుగు తుంది. వ్యవసాయానికి అనుసంధానిస్తే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

**వనపర్తి జిల్లాలో 3.18 లక్షల ఎకరాల సాగు భూములు**

వనపర్తి జిల్లాలో 3.18 లక్షల పైగా వ్యవసాయం సాగు చేస్తున్న భూములు ఉన్నాయి. లక్ష ఎకరాలకు పైగా కొండలు, గుట్టలున్న పట్టా భూములున్నాయి. 1,42,410 మంది ఉపాధి హామీ పనుల కొరకు నమోదు చేసుకున్న జాబ్ కార్డులు కలిగిన కూలీలు ఉన్నారు. వీరే కాకుండా లక్షా యాభై వేలకు పైగా వ్యవసాయ కూలీలు అదనంగా పని చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అను సంధానం చేస్తే వీళ్ళందరికి పని దొరకడంతో పేదలకు కుటుంబపోషణకు జీవనాధారం దొరకడంతో పాటు రైతాంగానికి కూడా ఆర్థిక పరమైన వెసులుబాటు లభించడం ఖాయం.

# మహేష్‌ను పరామర్శించిన సరితమ్మ



**మల్దకల్ ఆగస్టు 19(జనంసాక్షి)** గద్వాల నియోజకవర్గ మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామానికి చెందిన మహేష్ హత్యాయత్నం గురైన కర్నూలులో ప్రవేటు ఆసుపత్రి చికిత్స పొందుతున్నాడు. మంగళవారం జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆసుపత్రిలో పరామర్శించిమెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సరితమ్మ ఆదేశించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,మాజీ జెడ్పిటిసి భాస్కర్,ఎల్కూర్ నర్సిం హులు,ఎల్కూర్ తిమ్మప్ప,జమ్మిచేడు ఆనంద్,బిల్డర్ రామకృష్ణ,జంగం శేఖరయ్య, దదవాయి నర్సింహులు,విజయ్,జగన్నాథం,జానకి, ఏబేల్ తదితరులు ఉన్నారు.

# అలుగు గంగ పూజ చేసిన రైతులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట మండలం బోయిన్ పల్లి చెరు వు మంగళవారం అలుగు పారింది.అలుగు పారడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ అలుగు వద్ద గంగ పూజను ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వెంకటేశ్వర రావు, బోయిన్ పల్లి రాజు,ఎం. రాములు,క్రాంతి,మల్లేష్,వెంకటేష్,మల్టీ పర్పస్ కార్మికులు గుర్నాథ్,గోవిందు,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ధరలకే యూరియా విక్రయాలు జరగాలి

**- జిల్లా ఎస్పీ డి. జానకి**

**జడ్చర్ల, ఆగస్టు 19 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు యూరియా విక్రయాలు జరగాలని జిల్లా ఎస్పీ డీ. జానకి అధికారులకు సూచించారు. జడ్చర్ల పత్తి మార్కెట్‌లోని యూరియా నిల్వ కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ డి. జానకి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా విక్రయించాలని సూచించారు. యూరియా నిల్వలు, సరే పోరా గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం, జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జాగ్రత్తలు పాటించి పంటను కాపాడుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్**



**ఉప్పునుంతల ఆగస్టు 19 (జనంసాక్షి) :**
ఎడతెరపు లేకుండా గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు నీట మునిగినట్లయితే తగిన జాగ్రత్తలు పాటిస్తే పంటను కాపాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ మంగళవారం వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్నటు వంటి భారీ వర్షాలకు రైతులకు తగు సూచనలు చేయడం జరుగుతుందని వారన్నారు. పంట పొలాలలో వర్షపునీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు కురుస్తున్నటువంటి వర్షపు నీరు పొలం నుంచి బయటికి వెళ్లే విధంగా చిన్న చిన్న గండ్లు పెట్టుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ**

**ఉర్కొండ ఆగస్టు 19, (జనం సాక్షి)**
మండలంలోని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్థానిక ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అలా అప్లై చేసి డౌన్ లోడ్ చేసుకొన్న ఒక కాపీని పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని, మరొక కాపీని మం డపం దగ్గర అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులు తనిఖీ చేయడానికి వస్తే అట్టి దరఖాస్తు చేసుకున్న కాపీని చూపించాలని, మండపాలు విద్యుత్ వైర్లకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలని ఎస్సై తెలియజేశారు.





శిధిలావస్థ పాఠశాల భవనం..

## విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

**చిలప్ చేడ్, ఆగస్టు 19 (జనంసాక్షి) :**



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం ప్రమాదం పొంచి ఉన్న పాటలు కొన సాగిస్తున్న ఉపాధ్యాయులు చిలప్ చేడ్ మండలంలోని జగ్గంపేట గ్రామంలో శితిలావస్థలో వున్నా పాఠశాల భవనాన్ని తొలగించి నూతన పాఠశాల భవనం నిర్మించాలని ఎంపీడీఓ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సికింద్రాపురం సంధ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరిన పురాతన పాఠశాల భవనంలోనే విద్యార్థులకు క్లాసులు జరుగుతున్నాయి విద్యార్థులకు ఏ క్షణమైనా ప్రమాదం జరగవచ్చు అని గతంలో ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు పలుమార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ప్రస్తుతం వానకాల సీజన్లో అధిక వర్షాలు కురుస్తుండటంతో పాఠశాల భవనానికి ఏ క్షణమైన ప్రమాదం జరగవచ్చునని ప్రమాదం జరగకముందే అధికారులు గమనించి పురాతన భవనాన్ని తొలగించి నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సికింద్రాపురం సంధ్య, మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య అన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి



**చిలప్ చేడ్, ఆగస్టు 19 (జనంసాక్షి) :**
మండలంలోని చిట్కుల్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి పి.విఠల్ సందర్శించి విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలోనే విద్యార్థుల అభ్యసనకు గట్టి పునాది పడాలని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తూ, బోధనలో సుదీర్ఘ అనుభవం కలిగిన చిట్కుల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రా రెడ్డిని అభినందించారు. ఇందులో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సత్యనారాయణ, అనిత,సిఆర్పి లు మల్లేశం పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేసిన ఎడిఏ

**మల్దకల్ ఆగస్టు 19 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని మంగళవారం గద్వాల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంగీత లక్ష్మి ఆకస్మికంగా చేశారు.ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎరువుల కొరత ఉన్నందున రైతులకు సరిపడే ఎరువులు అందుబాటులో ఉంచి ఎంఆర్పి రేటు కంటే ఎక్కువగా అమ్మకూడదని ప్రతి రైతుకు బిల్లులను అందజేయాలన్నారు. ఎరువుల కొరత సృష్టించడంతో గ్రామాల్లోని వ్యవసాయ రైతులు వారు సరిపడే ఎరువులను అందజేయాలని ఆమె డీలర్లకు ఆదేశించారు.మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆమె సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈపాస్ మిషన్ ద్వారా అమ్మకాలు జరగాలని ఎవరైనా ఈ పాస్ ద్వారా జరగకుంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని ఆమె ఆదేశించారు.





# సెల్ ఫ్లీజ్..

◆ చెదరని సజీవ దృశ్యం ◆ ఫోటో జిల్లాలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

చిత్రం కోటి భావాల ప్రతి రూపం.. ఒక దృశ్యం సజీవ సాక్ష్యం, చిన్నప్పటి బోసినవ్వుల నుంచి కాటికి చేరేదాక జీవితంలో జరిగే ఎన్నో సంఘటనలు ఫొటోల రూపంలో నిక్షిప్తం చేసుకున్న జ్ఞాపకాలు పదిలం... ఇంట్లో జరిగే పుట్టిన రోజు, పెళ్లిరోజు. బారసాల ఇలా సందర్భం ఏదైనా ఫొటో మాత్రం ఎన్నో తీపి జ్ఞాపకాలు తీసుకొస్తుంది. బ్లాక్ అండ్ వైట్ రోజుల నుంచి ఈస్ట్మన్ కలర్ ఫొటోల రీళ్లు రెండు శతాబ్దాలు ప్రపంచాన్ని ఉర్రూతలూగిం చాయి. నేడు డిజిటల్ టెక్నాలజీ పుణ్యమా అని ఫొటోగ్రఫీ కొత్త పుంతలు తొక్కింది. అయితే డిజిటల్ టెక్నాలజీ ఫొటోగ్రఫీనే వృత్తిగా నమ్ముకున్న వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. ఫొటోలు ఒక జ్ఞాపకాల దొంతర. చిన్నప్పుడు ఇంతింత బుగ్గలేసు కుని ఉన్న ఫొటోలు చూసుకుంటే మైమరిచిపోతాం... పుట్టినరోజు, పెళ్లిరోజు, పాఠశాల వార్షి కోత్సవం ఇలా పలు సందర్భాల్లో తీసుకున్న ఫొటోలు మనకు తీయని జ్ఞాపకాలుగా మిగిలి ఉంటాయి. ఆ మధురమైన గతాన్ని నేటికీ కళ్ల ముందు ఉంచేది ఫొటోగ్రఫీ. ఇది హాబీ మాత్రమే కాదు... నేటికీ ఉపాధిగా ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోంది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఫొటోగ్రాఫర్లు ఎదుర్కొ ంటున్న సమస్యలపై 'జనం సాక్షి' కథనం..

### ఫోటోగ్రఫీ సజీవ చిత్రం : డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



జ్ఞాపకాలను కలకాలం పదిలం చేసే సాధనాలు ఫోటోలు ప్రపంచంలో ఏ సుందర దృశ్యాన్నైనా క్షణాల్లో ఇంటి నుంచి వీక్షించే పరిజ్ఞానం పెంపొందాక ఫోటో్గ్రఫీకి ఆదరణ మరింత పెరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ పెరగడంతో సీనియర్ ఫోటో్గ్రాఫర్లు లక్షల రూపాయలు వెచ్చించి ఫోటో కెమెరాలు కొననేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు సెల్ ఫోన్లు రావడంతో చాలామంది చిన్న చిన్న కార్యక్రమాలు ఫోన్లోనే చిత్రీకరిస్తున్నారు. ప్రపంచ ఫోటో్గ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఫోటో్గ్రాఫర్లు, ఫోటో జర్నలిస్టులకు డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్నమాణిక్యం శుభాకాంక్షలు తెలియజేశారు.

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 19 (జనం సాక్షి)**

**1820 ఫొటోలకు ప్రాధాన్యం**

1820 నుంచే ఫొటో్గ్రఫీలో కొందరు ప్రయో గాలు చేస్తూ ఆ కాలంలోనే ప్రాధాన్యం కల్పించారు. అందులో వైస్పోర్ ఒకడు. 1897 నాటికి ఫొటో్గ్రఫీ ప్రాసెస్ ను జోసెఫ్ వైస్పోల్ నిప్పే లూయిస్ దగ్గరీ తుదిరూపు తెచ్చారు. డగ్గార్ టైప్ ఫొటో ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. ఆ టెక్నాలజీలో తీసిన చిత్రాన్ని ఫ్రెంచ్ గవర్నమెంట్ హక్కులు కొనుగోలు చేసుకుంది. దీంతో 1838 నాటికి వాణిజ్యపరంగా గుర్తింపు లభించింది. కాగా 1836లోనే వైస్పోర్ హెలియో్గ్రఫీ విధానంలో తీసిన చిత్రాలు సక్సెస్ అయ్యాయి. చైస్ పోర్ చిన్న కెమెరాతో సిల్వర్ కొరైడ్ పేపర్ కోటెడ్ ఫొటోను అందించాడు. ఆ చిత్రం 1826-27 మధ్య బాహ్య ప్రపంచంలోకి వ చ్చింది. తర్వాత లూయిస్ తో కలిసి పనిచేసి నుంచి ఫలితాలను రా బట్టగలిగాడు. కాగా 1920 సంవత్సరాన్నే ఫొటో జనసంగా భావిస్తా రు. తర్వాత క్రమంలో కాలో టైఫ్ నెగిటివ్, సాల్ట్ ప్రింట్ విధానాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానాన్ని హెన్నీ ఫాల్స్ అందుబా టులోకి తెచ్చాడు. థోమస్ వెస్ట్ వుడ్ అనే వ్యక్తి 1800 సంవత్సరంలో ఫొటో్గ్రఫీలో చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు.

**అప్డేటే అసలు సమస్య**

జిల్లాలో దాదాపు వేయి కి పైగా ఫొటో, వీడియో్గ్రా ఫర్లు ఉన్నారు. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో వస్తున్న కెమెరాలు, లెన్స్ లను వినియోగించడంలో క్రాప్ ఫ్రేమ్ ఫొటో ్గ్రాఫర్లు(సంప్రదాయ ఫొటో్గ్రాఫర్లు) వెనకబడి పోతున్నారు. ప్రస్తుతం ఫుల్ ఫ్రేమ్ ట్రెండ్ నడుస్తోంది. నీలిమబ్బుల్లోనైనా కాంతివంతంగా ఫొటోలు వస్తున్నాయంటే కెమెరాలు, అందులోని లెన్సే కారణం. వీటి ధర కనీసం నాలుగైదు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటోంది. ఎన్నో కష్ట నష్టాలకోర్చి లక్షల పోసి కెమెరాలు కొన్నా అవి ఏడాది పాటు నడవడంలేదు. అంత లోపే మరో ఉన్నతమైన కెమెరాలు మార్కెట్లోకి వస్తున్నాయి. దీనిని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా బలంగా ఉన్న కొందరు అధునాతన మైన కెమెరాలను కొనుగోలు చేసి వాటిని అద్దెకు ఇస్తూ వేలా దిరూపాన్నారు. కెమెరా మోడల్ ను బట్టి రోజుకు రూ. 3 వేల నుంచి రూ.6 వేల వరకు అద్దె కు ఇస్తున్నారు. వాటికే అంత మొ త్తం చెల్లిస్తే రోజంతా కష్ట పడిన ఫొటో్గ్రాఫర్లకు అందులో నాలుగో వంతు కూడా మిగలదు. ఈ నేపథ్యంలో వారికి సొంతంగా కెమెరాల కొనుగో లుకు ప్రభుత్వం ఆర్థిక చేయూత ఇస్తే వృత్తిలో రాణించేందుకు అవకాశం ఉంటుంది. ఈ విష యాన్ని పలు మార్లు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సీనియర్ ఫొటో్గ్రాఫర్లు చెబుతున్నారు.

**సెల్ ఫోన్లలో అత్యాధునిక కెమెరాలు**

గతంలో కెమెరాలు ప్రత్యేకంగా తీసుకెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రతి సెల్ఫోన్ లో కెమెరా అనేది సర్వసాధారణ మైంది. పిండికొద్దీ రొట్టె అన్నట్టు స్మార్ట్ ఫోన్లు మార్కెట్ లోకి వచ్చాక సెల్ఫోన్లలో కెమెరాల సామర్థ్యం గణనీయంగా పెరిగింది. అది మల్టీపర్పస్ గా ఉపయోగపడు తుండడంతో ప్రతి ఒక్కరికీ ఫొటోలు తీయడం ఒక అలవాటుగా మారింది.
గతంలో దర్శనీయ ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల వద్ద ఫొటో్గ్రాఫర్లు ఉండేవారు. అక్కడికి వచ్చిన సందర్శకుల అభిరుచికి తగినట్లుగా అందమైన ఫొటోలను తీసి అక్కడే ప్రింట్ ఇచ్చేవారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ ల రాకతో ఆ అవకాశం కూడా లేకుండా పోయింది.

### అవుటిడోర్ ఫొటో గ్రఫీ చేస్తున్నా..

**- బిట్ల శ్రీకాంత్, ఓడిఎఫ్ ఫ్యాక్టరీ సంగారెడ్డి.**



20 సంవత్సరాలుగా అవుట్ డోర్ ఫొటో్గ్రఫీ చేస్తున్నా. ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీ పల్ల ఔత్సాహిక ఫొటో ్గ్రాఫర్లు కనుమరుగవుతు న్నారు. సెల్ టెక్నాలజీతో ఎవరికి వారే ఫొటో లు, వీడియోలు తీసుకుంటున్నారు. దీంతో ఫొ టో ్గ్రాఫర్లు ఇతర రంగాలకు వెళుతున్నారు.

### స్టూడియోలు బంద్ అవుతున్నాయి..

**- వెంకట్, బుదేరా మునిపల్లి మండలం.**



సెల్ ఫోన్లు రావడంతో స్టూడి యోలకు కష్టకా లం వచ్చింది. ఎవరూ ప్రింట్ వేయించుకోవ డంలేదు. ఫొటోలు తీయించుకున్నా ప్రింట్లు వేయించుకోవడం లేదు. స్టూడి యోలు ఒక్కొ క్కటిగా బంద్ అవు తున్నాయి. మండల కేం ద్రాలలో ఫొటో స్టూడియోలు నడిపిస్తున్న గ్రామీణ ఫొటో్గ్రాఫర్లకు కుటుంబ జీవనం భారమవుతుంది. ప్రభుత్వం ఫొటో్గ్రాఫర్లపై దృష్టి పెట్టి కనీసం సబ్సిడీ రుణాలు అందించాలి.

# మధురస్మృతులను చిరకాలం నిలిపేది ఫోటోగ్రఫీ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (జనం సాక్షి):**
ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం చెబుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఫోటోగ్రాఫర్ లందరికీ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ ను కలెక్టర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ

- టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య







**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 19 (జనం సాక్షి(**
మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం, ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, టిజిఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టియుడబ్లుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, టియుడబ్లుజె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు , పాత్రికేయులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే ఆయుధం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి)**
చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యక్ష సాక్ష్యం ఫోటో అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ , కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని,విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు. చరిత్రను నమోదు చేయడానికి మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాల వారికి తెలుపడానికి ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయని వివరించారు. తరతరాల భావోద్వేగాలను, కథలను తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఒక శక్తి వంతమైన మాధ్యమమని చెప్పారు. గతకాలపు జ్ఞాపకాలను పదిలంగా అందించే ఫోటోలు తీపి గుర్తులుగా మిగిలి ఉంటాయన్నారు. ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్,యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**నాగర్ కర్నూల్, ఆగస్టు19(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, ఫోటో గ్రాఫీ ఒక వ్యాపారం కాదు ఇది ఒక కల అని అన్నారు. గతంలో ఫోటో గ్రాఫర్‌లకు మంచి విలువ ఉండేది, నేడు మనం కూడా విలువలతో కూడిన జీవితం అలవారుచుకోవాలని అన్నారు. ఫోటో సృష్టి కర్త డాగురేకు నివాళులు తెలిపారు. సీనియర్ ఫోటో గ్రాఫర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటో గ్రాఫర్ లకు మరియు కస్టమర్ లకు ఫోటో గ్రాఫీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు, సాంకేతిక మార్పులపై మాట్లాడుతూ, సభ్యులు పరిశ్రమలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలపై విశ్లేషణ చేశారు. ఫోటోగ్రఫీ ఒక కళతో పాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాలూకా అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి శివ కోశాధికారి సలామ్ మాజీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, గంధం ప్రసాద్ సభ్యులు సుధాకర్ రెడ్డి, రఘు, అజయ్, వీరేందర్, శ్రీనివాసులు, సహదేవుడు, రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏయే ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజ మానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్‌లను చూసి రైతు లకు యూరియా ఇవ్వాలన్నారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

**మిడ్జిల్ ఆగస్టు 19 (జనం సాక్షి)**
మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఓర్సు మనోహర్ (18) అనే యువకుడు గత కొంతకాలంగా వెంటపడుతూ వేధింపులకు గురి చేస్తున్నాడు అని బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతనిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

**మొగుడంపల్లి, ఆగష్టు 19(జనం సాక్షి )**



మండల పరిధిలోని ధనసిరి గ్రామంలో సోమవారం రాత్రి విషాద సంఘటన జరిగింది. గ్రామానికి చెందిన పరశురామ్ అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

- సీపీఎస్ రద్దుకు పిఆర్టియు టీఎస్ పంతం
- సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్త మహా ధర్నా

**మక్తల్, ఆగస్టు 19 (జనంసాక్షి)**
ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం మక్తల్ మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి అనిల్ గౌడ్ ఈ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియు టీఎస్ పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ మక్తల్ మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబు, అసోసియేట్ అధ్యక్షులు ఆర్ కే అశోక్, రాష్ట్ర అసోసియేట్లు గాయత్రి రమేష్, బాల్ రాజు, సీనియర్ సభ్యులు చంద్రశేఖర్, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



## కొడిపల్లి పెద్ద చెరువుకి ప్రత్యేక పూజలు

- నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

**కొడిపల్లి ఆగస్టు19,(జనంసాక్షి)**

?ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొడిపల్లి మండల కేంద్రంలో గల పెద్ద చెరువు నిండు కుండలా మారి అలుగు పారిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మరియు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, బుదవారం చెరువును సందర్శించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేంకటేశ్వర్ రెడ్డి, నాయకులు చిన్నం రెడ్డి, ఇట్టబోయిన కిషన్, ఉడుత రాజు, కౌడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కుమార్ మొల్లగరం చేతుల మీదుగా కన్వకేషన్ సర్టిఫికేట్ అందుకున్న డాక్టర్ రవికుమార్



**మానవపాడు, ఆగస్టు 19 (జనం సాక్షి )**

పాలమూరు యూనివర్సిటీలో, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న అలంపూర్ నియోజకవర్గం, మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి గ్రామానికి చెందిన డాక్టర్ రవికుమార్‌కు ఉస్మానియా యూని వర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ నారాయణ మరియు ఉపకులపతి కుమార్ మొల్గారం చేతుల మీదుగా మంగళవారం కన్వకేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్‌ను ప్రత్యేకంగా మానవపాడు మండల ప్రజలు, శ్రేయోభిలాషులు, పలువురు అభినందించారు.

## వేతనాలు ఇప్పించాలని ఆశ వర్కర్ల వినతి

**చిన్నశంకరంపేట ఆగస్టు 19(జనం సాక్షి)**

మూడు నెలల నుండి తమకు వేతనాలు రావడంలేదని, ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయి సింధుకు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలోనాగమణి, బుజ్జి, అనిత, సంతోష, కల్పన, రాజమణి, శకుంతల, యేసుమని, లలిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**జోగిపేట ఆగస్టు 19(జనం సాక్షి) :** మొక్కలు నాటి పర్యవనాన్ని కాపాడాలని దీనికి అందరూ కృషి చేయాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. బుధవారం నాడు 17వ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. ఇంటింటికి మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా మీదే అని ఆయన తెలిపారు మానవాది మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు చెట్లు పర్యావరణాన్ని కాపాడమే కాకుండా భవిష్యత్తు తరాలకు వెలుగునిస్తాయని ఆయన తెలియపరిచారు అంతరించిపోతున్న వృక్షజాతిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.



# బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

ఆశా వర్కర్ల వినతి

**చారకొండ, ఆగస్టు 19 ( జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆశా వర్కర్లు మంగళవారం మండల వైద్యాధికారి మంజు భార్గవికి వినతి పత్రం అందజేశారు. తమకు వేతనాలు రాక ఆర్థికంగా కుటుంబ పోషణ, నిత్యావసరాలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని తమ ఇబ్బందులను గుర్తించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరి చేసి తమను ఆదుకోవాలని మండల వైద్యాధికారి మంజు భార్గవిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పెండింగ్ జీతాలు చెల్లించని యెడల ఆగస్టు 25న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఆశాలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వలియ, ఉపాధ్యక్షులు విద్యారాణి, ఆశాలు రజియా, సత్యవతి, సన, రజిత, స్వర్ణలత, సరిత రాములమ్మ పాల్గొన్నారు.



**ఆశా వర్కర్ల ధర్నా**

**మానవపాడు, ఆగస్టు 19 (జనం సాక్షి)**

నెలనెలా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ.. అలంపూర్ నియోజకవర్గం..మానవపాడు లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మంగళవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆన్లైన్ సేవలు, ఇతర పనుల కారణంగా తమ పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలను ఆదుకోవడా నికి ప్రభుత్వం స్పందించి వేతనాలు వేతనాలు పెంచాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. వీధుల్లో లేని పనులతో తమను వెట్టిచాకిరి చేయి స్తున్నారని ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించనిచో సెప్టెంబర్ 1న చలో హైద రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని



వైద్యాధికారికి సమర్పించారు. ఈ సంద ర్భంగా పెండింగ్లో ఉన్న పారితోషికాలు వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ఫిక్స్ వేతనం రూ 18000 చెల్లించాలన్నారు. రాత్రింబవళ్లు పని చేస్తున్న మాలాంటి ఆశ కార్యకర్తల పారితోషికాలు నిలిపి వేయడం చాలా బాధాకరమని అన్నారు. గతంలో చెల్లించిన విధంగానే ఇప్పుడు ఈ ప్రభు త్వం ప్రతినెలా ఒకటో తారీఖున పారితోషికాలు విడుదల చేయాలని అన్నారు. ఆశా వర్కర్లు లత, సుజాత, వెంకటేశ్వరి, లీలావతి,మద్దమ్మ, లక్ష్మీ దేవమ్మ, వివిధ గ్రామాల వారు ఉన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్‌లో పర్మిషన్ తీసుకోవాలి

- రేగోడు ఎస్సై పోచయ్య

**రేగోడు, ఆగస్టు19 (జనంసాక్షి)**

గణేష్ మండపాల వద్ద ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని రేగోడ్ ఎస్సై పోచయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని మీ సేవలో ఆన్లైన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కొరకు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాల న్నారు. పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటు చేయాలనుకునే వారు గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోవాల న్నారు. వినాయక మండపాలను ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని,రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు.గణేష్ దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల వద్ద విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవడం వల్ల పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తార న్నారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి





**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 19 :**

చేర్యాల పట్టణానికి చెందిన కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య సతీమణి సులోచన(52) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ డా. పరమేశ్వర్ సోదరుడు రామగళ్ల అంజయ్య (60) సోమ వారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం కార్యకర్తలతో కలిసి కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మద్దూర్ మండల మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, చేర్యాల మాజీ కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల యాదగిరి, మద్దూరు మండల అధ్యక్షుడు మ్యాక మల్లేశం, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, పల్లె కనకయ్య, బోయిని శ్రీనివాస్, గద్దల మహేందర్, ఆరుట్ల వినీత్, మహమ్మద్ కలీం పాషా, సుద్దాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**మద్దూరు ఆగస్టు 19 (జనంసాక్షి)**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాద పూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరా లను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ.. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల కు పోలీస్ శాఖ



అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వర్షాల వల్ల ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలి

**– వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 19 జనంసాక్షి :**
జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అధికా రులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహి స్తున్న వరద ఉధృతిని పరిశీలించారు.సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు.వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ.చంద్రశేఖర్, ఈ. ఈ. జగన్మోహన్, తహశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ పాల్గొన్నారు.



**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- ఊర్కొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ**

**ఊర్కొండ ఆగస్టు 19, (జనం సాక్షి)**
భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వీలై నంత వరకు సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న వేళ ఎవరు దాటడానికి సాహసం చేయకూడదని ఊర్కొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ అన్నారు. మంగళవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ముసురు,ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు వస్తున్నాయని గ్రామాలలో పాతబడిన ఇండ్లలో ఎవరు ఉండరాదని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# శిథిలావస్థల ఇండ్లలో ఉండరాదు : మున్సిపల్ కమిషనర్



**జడ్చర్ల, ఆగస్టు 19 (జనంసాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న పాడుబడిన ఇండ్లల్లో ఉండరాదని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. 9వ వార్డు శంకరాయపల్లి తండాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం తండాకు చెందిన హనుమంతు ఇల్లు కూలిపోవడంతో విషయం తెలిసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తో కలిసి కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లు కూలిన కుటుంబ సభ్యులకు తగు జాగ్రత్తలను సూచించి ఇంటిని కాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి పంపించారు. అలాగే తండాలో శిథిలావస్థలో అంగన్వాడి, పాఠశాల భవనాలను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాత ఇండ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గోపాల్ నాయక్, కిషన్, నాయకులు కృష్ణారావు, వార్డ్ ఆఫీసర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో విగ్రహ ప్రతిష్ట

**- ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్**



**సదాశివపేట ఆగస్ట్ 19(జనం సాక్షి)**
పట్టణంలోని లోపలి కోట హనుమాన్ మందిరంలో ఈశ్వర, నందీశ్వర, నవగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు మడుగుల సర్వోత్తమ శర్మ అర్చక బృందం చే ఆవాహిత దేవత పూజ, అష్టోత్తర108 కళాశాలతో మహాన్న వనం, మూల మంత్ర హెూమంలో తదితర పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద విస్తరణ చేశారు. 20 న విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలన్నారు. పాల్గొన్న దంపతులు మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజ్ గౌడ్, మునిపల్లి వెంకటేశం, గుజ్జరిశంకర్, మునిపల్లి మాణిక్, గాజుల ప్రవీణ్ దంపతులచే హెూమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మఠం చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పోల మనోహర్ నిర్మల, గాజుల అశోక్, బలరాజ్,జలరాం మనోహర్, గున్నాల సత్యనారాయణ, పోల సంగమేశ్వర, లోపలి కోట పద్మశాలి కులదైవ సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం, లోపలి కోట పద్మశాలీలు, భక్తులు పాల్గొన్నారు.

# ఎడ తెరిపి లేని వానతో...
# చెరువులకు జలకళ...పంటలకు ప్రాణ సంకటం

## పొంగుతున్న వాగులుబిరాక పొకలు బంద్

**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు19 (జనం సాక్షి):**
వారం రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలతో చెరువులు నిండి జలకళ సంతరించుకున్నాయి. అదే సమయంలో పంటలు మునిగిపోయి పంటలకు ప్రాణ సంకటంగా మారింది. అలాగే చెరువులు అలుగు పారి వాగులు పొంగి పొరలదాంతో రోడ్లపై నుంచి వరద పారడంతో నారాయణ పేట జిల్లా లోని అనేక గ్రామాలకు రాక పోకలు స్తంభించాయి. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. నారాయణ పేట కొండారెడ్డి పల్లి చెరువు, ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామ చెరువు, నారాయణపేట మండలం అపిరెడ్డి పల్లి, గుర్లపల్లి చెరువు,తదితర గ్రామాల చెరువులు రాత్రి పడిన వర్షానికి నిండుకుం డలా నిండి అలుగు పారుతు న్నాయి. నిరంతరంగా ముసు రువాన పట్టడం వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాల భూములు కడుపునిండా నీళ్లు త్రాగడం వల్ల నీరు కాలువల ద్వారా చెరువు లకు చేరుతున్నాయి. చెరువులో నిండుకుం డల మారి కాలువలు చెక్ డ్యాము ల ద్వారా భారీగా నీరు పారు తున్నది. నారాయణపేట సత్యనారాయణ స్వామి దేవాలయం వెనుక భాగ మున రోడ్డు పైకి నీళ్లు వచ్చి రాకపోకలు



నిలిచిపోయాయి. అదేవిధంగా నారాయణ పేట వల్లంపల్లి చెరువు నిండడం వల్ల పగడి మారి గ్రామం మీద రోడ్డు ఉధృతంగా కాలువ ప్రవహిస్తున్న నందున నాలుగు గ్రామాలకు పగిడి మారి ఓబులాపురం అమీదిపూర్ సామానుర్ గ్రామా లకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడి గ్రామ ప్రజలు ఇక్కడికి ఇక్కడి గ్రామ ప్రజలు అక్కడకి పోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఆయా గ్రామాల నుంచి నారాయణ పేటకు చదువు కోవడానికి వచ్చే విద్యార్థులు పాఠశాల లు,కళాశాలలకు రాలేకపో యారు.



**నీట మునిగిన పంటలు...అపార నష్టం**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షంవరి పంటకు అనుకూలమైనప్పటికి కంది, పత్తి పంటలకు విపరీతమైన నష్టం కల్పించింది. పొలం నిండా నీరు నిలవడం వల్ల మొక్కలు మునిగిపోయి కుళ్లి పోతున్నాయి. రైతులు ఆరు గాలం శ్రమించి కష్టపడి రెండే నెలలు కాపాడిన పంటలు మునిగిపోతున్నయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వారం రోజుల క్రింద మొక్కల పొదలకు కలుపు తీయించారు. కలుపు తితకు రైతులు ఎకరాకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకు న్నారు. రెండు నెలల మొక్క ఉన్నందున మొక్క ఏపుగా ఎదగాలని మొక్కలకు ఎరువులు వేశారు ఈ వర్షం కారణంగా ఎరువులు వృధా అయి ఆర్థికంగా రైతు తీవ్రంగా నష్టపోయాడు.ఎడతెరిపి లేని వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వము ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతం గా ప్రకటించి నష్టపోయిన రైతులకు పరిహా రం అందించాలని ఈ ప్రాంత రైతులు భారతీ య కిసాన్ సంఘ్ నాయకులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరు బీమా చేయించుకోవాలి

**- ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ మృదల్ మోహన్**

**లింగాల , ఆగస్టు 19( జనం సాక్షి)**
ప్రతీ ఒక్కరు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని లింగాల ఎస్బిఐ బ్రాంచ్ మేనజర్ మృదల్ మోహన్ అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని శాయిన్ పెట గ్రామంలో జన సురక్ష సచ్చురేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవిత, ప్రమాద బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 18 నుంచి 50 సంవత్సరాల లోపు వయసున్న వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రమాదవశత్తు, సాధారణ మరణం సంభవించినప్పుడు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా జీవిత బీమా లభిస్తుందని తెలిపారు. అదే విధంగా అటల్ పెంక్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈకేవైసీ, నామినీ, ఆన్‌లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జరుప్లా రూపేష్, శ్రీశైలం, గ్రామస్తులు చందర్, ఉసెన్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## మాజీ సర్పంచ్ మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**నంగునూరు, ఆగస్టు 19 (జనం సాక్షి )**



సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపాన్ని తెలియజేసారు. మృతి బాధాకరమన్నారు. మాజీ సర్పంచ్‌గా నిత్యం గ్రామ అభివృద్ధి కి పరితపించారని, గ్రామానికి, పార్టీ కి చేసిన సేవలను కొనియాడారు, వారి ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

**- రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ**




**చిన్నశంకరంపేట ఆగస్టు 19( జనం సాక్షి)**
ప్రపంచ ఛాయచిత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ లూయిస్ జాక్వెస్ మండే డాగ్యురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు నిద్రపోయిన స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరునగరి వెంకటేశం, ఆంజనేయులు, శేఖర్, నర్సింలు, ప్రభు, పాల్గొన్నారు.

## ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



**ఝరాసంగం, ఆగస్టు19(జనం సాక్షి):** ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం.... కుప్పానగర్ గ్రామ శివారులోని ఓ పాడుబడిన ధాబాలో 30 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టుపక్కల వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడి బంధువులు ఎవరైనా వ్యక్తిని గుర్తించిన చో ఈ 8712656771 కు ఫోను చేయగలరని ఆయన తెలిపారు.

## హుస్నాబాద్ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో లూయిస్ మండేకు నివాళి

**హుస్నాబాద్, ఆగస్టు 19, (జనం సాక్షి) :** ప్రపంచ కెమెరా సృష్టికర్త లూయిస్ మండేకు మంగళవారం హుస్నాబాద్ డివిజన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి,అధ్యక్షులు ముక్కెర రాజు, ప్రధాన కార్యదర్శి బైరగోని రాము, ఉపాధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్,కోశాధికారి కొడముంజ రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శి పశ్చిమట్ల శ్రీకాంత్, గౌరవ సలహాదారులు తాడూరి సురేష్, ఎలుగూరి మహేష్,కొండి రవీందర్, కళ్లెం లక్ష్మణ్,ముక్కెర రమేష్,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దు కోసం మహా ధర్నా : పిఆర్‌టియు టిఎస్




**మహమ్మదాబాద్ /గండీడ్, ఆగస్టు 19 (జనంసాక్షి) :**
ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని పిఆర్‌టియు టిఎస్ డిమాండ్ చేసింది. పిఆర్‌టియు టియస్ మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ను పి ఆర్ టి యు టి ఎస్ మహమ్మదాబాద్ అధ్యక్షు లు బీజం భీంరెడ్డి,ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహమ్మాదాబాద్ బాలుర, బాలికల పాఠశాలల్లో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1సోమవారం నాడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ లో తలపెట్టిన ధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏం సురేందర్ రెడ్డి,పి ఆర్‌టియు సీనియర్ నాయకులు టి.రవీందర్ రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే పాండురంగారెడ్డి,బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నీలకంటప్ప, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ రాము, తిరుపతిరెడ్డి, పాండు,పిడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గీత,జిల్లా కార్య వర్గ సభ్యులు హనుమంతు,విష్ణు,మండల అసోసియేట్ అద్యక్షులు బి నరసింహులు,మండల కార్యవర్గ సభ్యులు,బసయ్య, మంజుల పిఆర్‌టియు టియస్ సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాత పెన్షన్ విధానం అమలు చేయాలి**
**- పిఆర్‌టియు టిఎస్**
**మండల అధ్యక్షుడు బాలరాజు గౌడ్**
**భూత్పూర్ ఆగష్టు19 (జనంసాక్షి):**
ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు పర్చాలని పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక కెఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సెప్టెంబర్ 1న నిర్వహించే సిపిఎస్ రద్దు మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ అధ్యక్ష,కార్య దర్శులు బాలరాజు, కృష్ణ మాట్లాడారు. రిటైర్మెంట్ ఉద్యోగులు ఆత్మగౌరవంతో జీవించాలనే ఆకాంక్షతో సెప్టెంబర్ 1న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను నిర్వహిసున్నట్టు ఆయన వెల్లడించారు. సీపీఎస్ రద్దుచేసే వరకు రాజీలేని పోరాటాలు చేస్తామని స్పష్టంచేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే ఆత్మగౌరవ సభకు ఉద్యోగులు భారీగా హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్ఈవోసి ఎంవో బాలు యాదవ్, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, కొప్పోలు యాదయ్య, సాయిరాం గౌడ్, జిల్లా మండల ప్రతినిధులు సురేందర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.




## ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు మంజూరు చేయాలి

10 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా అందరూ విధిగా ఆర్ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎల్‌డిఎం విజయ్ కుమార్ సమావేశ ఎజెండాలోని 9 అంశాలను చదివి వినిపించారు. సమావేశంలో స్వయం సహాయక సంఘాలకు, సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 మొత్తంగా ఎం ఎస్ ఎం ఈ రంగానికి 310.30 కోట్లు, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 కోట్ల రుణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. మొత్తం ప్రాధాన్యత రంగాలకు రూ.3833.48 కోట్ల వరకు రుణాలు మంజూరు చేయాలని రుణ ప్రణాళిక ను నిర్దేశించారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం షణ్ముఖ చారి, ఎస్.బీ.ఐ సీఎం క్రెడిట్ జఫ్ఫార్ మొయినుద్దీన్, టిజీబి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, యూబీ ఐ ఏటీఎం మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఈ డబ్ల్యూ ఎస్..కమిషన్ ఏర్పాటు కోసం ఢిల్లీలో ధర్నా




**న్యాల్ కల్, ఆగస్టు 19, (జనం సాక్షి) :**
"హలో రెడ్డి చలో ఢిల్లీ – రెడ్డి జాగృతి" ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. 36 గంటల దీక్షలో భాగంగా మొదటి రోజు ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. జాతీయ స్థాయిలో ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్, కార్పొ రేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దీక్ష చేపట్టారు.



**కార్పొరేషన్ ఏర్పాటుతోనే అభ్యున్నతి..**
"రెడ్డి జాగృతి" గౌరవ అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి.....
జాతీయస్థాయిలో రెడ్డి కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తేనే అర్హులైన రెడ్డి సామాజిక వర్గానికి సముచిత న్యాయం, అభ్యున్నతి దక్కనుందని న్యాల్ కల్ మండలం,గణేష్ పూర్ గ్రామ నివాసి, జహీరాబాద్ నియోజకవర్గం "రెడ్డి జాగృతి" గౌరవ అధ్యక్షుడు బిరాదార్ జగనాథ్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దీక్ష వద్ద మంగళవారం మొదటిరోజు జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందక నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో "రెడ్డి జాగృతి" వ్యవస్థాపన అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీలు కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాం రెడ్డి, మల్లు రవి, జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను తెగించి మహిళను కాపాడిన కానిస్టేబుల్ స్వామి



**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 19 :**
పట్టణంలోని పెద్ద చెరువులో దూకిన ఓ మహిళ ప్రాణాలను చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాండ్ర స్వామి సూపర్ పోలీస్ అనిపించుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా కుటుంబ సభ్యులపై విరక్తి చెంది మంగళవారం ఉదయం చేర్యాల పెద్ద చెరువులోకి దూకి చనిపోవడానికి సిద్దమై నడి చెరువులో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మహిళను అటువైపుగా వాకింగ్ చేస్తూ వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్ స్వామి చెరువులోకి దిగి ధైర్య సహాసాలతో ప్రాణాలకు తెగించి ఈత కొట్టుకుంటూ మహిళ ప్రాణాలను కాపాడాడు. తన ప్రాణాలను సైతం తెగించి మహిళను కాపాడిన ఆ కానిస్టేబుల్ ను పలువురు అభినందించారు.

# ఎరువులు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి..

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వంలో లేని ఎరువుల కొరత ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్లా వచ్చింది.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కొరతని అన్నారు. గత సమైక్య పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్లా అయితే క్యూ లైన్‌లు కట్టి యూరియా కోసం పడిగాపులు కచారో అట్లనే మళ్ళీ పునరావృతం అయిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ముందు చూపుతో పంటకు ముందే గోదాంల్లో స్టాక్ పెట్టించే వారని.. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూస్తనట్లు మండి పడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం.. దేశంలోని బీజేపీ ప్రభుత్వం రెండు ఎరువులు ఇవ్వడంలో విఫలం అయ్యారని.. ఆంధ్రప్రదేశ్‌కు ఎరువులు తీసుకుపోతున్న సోయి లేకుండా ఈ దద్దమ్మ సీఎం, 16 మంది ఎంపీలు ఎం చేస్తున్నట్లన్నారు.. ఎరువులు ఇవ్వ చెత కాకుంటే గద్దె దిగాలని, ఎరువులు తెస్తారా రాజీనామా చేస్తారా అనేది ఆలోచించుకోవాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామానికి, రైతు పంట పొలం దగ్గరికే యూరియా వచ్చేదని నేడు యూరియా దుకాణం దగ్గరికి పోయిన దొరికే పరిస్థితి లేదని మండి పడ్డారు. ఎరువుల కొరత తీర్చకుంటే రాబోయే రోజుల్లో తీవ్ర పోరాటంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కౌన్సిలర్స్ పార్టీ సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన మహిళా నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జగిర్యాల, కొండాపూర్ చెరువును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**



**రేగోడ్, ఆగస్టు19 (జనంసాక్షి):** వారంరోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా జగిర్యాల, కొండాపూర్ చెరువు భారీగా అలుగు పొంగిపొర్లు తుండడంతో మంగళవారం నాడు అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ రేగోడ్ తహసిల్దార్ దత్తరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ప్రజలు నివాసం ఉండకూడదని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే మండలంలో 10 ఇల్లు వర్షానికి కూలడంతో వాటికి బిల్లులు కూడా మంజూరు చేస్తున్నామని తహసిల్దార్ దత్తరెడ్డి తెలిపారు.

## కుర్తి రావులచెరువులో ఇండ్లకు విద్యుత్ సరఫరా



**మల్దకల్ ఆగస్టు 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం తెల్లవారుజామున ఇండ్లకు విద్యుత్ కావడంతో ఇంట్లో ఉన్న ఫ్యాన్లు టీవీలు పూర్తిగా కాలిపోయాయి. సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం పై ఉన్న బుడ్డీలు పగిలిపోవడంతో విద్యుత్ సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడి గ్రామ ప్రజలు ఇబ్బందులు గురయ్యారు. గతంలో విద్యుత్ అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోలేదని కాలినవాసులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం మరమ్మతులు చేపట్టి ఎస్సీ కాలనీకి విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కాలిని వాసులు కోరుతున్నారు.

## డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత

దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయ వద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది స్కూల్స్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

## 26న కల్వకుర్తికి మంద కృష్ణ మాదిగ రాక



**వెల్దండ ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఈనెల 26 న కల్వకుర్తి కి రానున్నారని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పు గెల్వాయ్య మాదిగ తెలిపారు ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ రాజు మాదిగ గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పు గెల్వాయ్య మాట్లాడుతూ వృద్దులకు,వితంతువుల,బీడీ, గీత, కృష్టి, వంటరి మహిళకు 2000/ నుండి 4000/ వరకు వికలాంగులకు 4000/ నుండి 6000/ వరకు కండరాల బలహీనత బాధితులకు 15000/ పిన్షన్ పెంచుతామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టులో హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పిన్షన్ దారులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 09 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో తలపెట్టే పిన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం ఈనెల 26 న కల్వకుర్తికి మంద కృష్ణ మాదిగ సన్నాహక సభకు హాజరు రానున్నారు. వెల్దండ మండల మండలంలోని ఉన్న అన్ని గ్రామాల వికలాంగులు వృద్ధులు వితంతువులు ఆసరా పిన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ప్రభాకర్, మాడుగుల శంకర్, మంగళగిరి శ్రీను, రమేష్, నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 1న పిఆర్టియు ధర్నా

**- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మానయ్య**

**జోగిపేట ఆగష్టు 19(జనం సాక్షి) :** సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న పిఆర్టియు సంఘం తలపెట్టిన మహాధర్నను విజయవంతం చేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య అన్నారు. ఈ సందర్భంగా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. బుధవారం జోగిపేట బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు ఏ. మాణయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 1న చేపట్టే మహాధర్నా కార్యకరమాన్ని విజయవంతం చేయడానికి మండల శాఖలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులం దరూ ధర్నా సందర్భంగా సెలవు పెట్టి నలుపు రంగు దుస్తుల్లో ధర్నా లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందోలు అర్బన్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరోత్తమ్ కుమార్, జనార్దన్ గౌడ్, అందోలు రూరల్ శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రాజమల్లు, మయాచారి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు నరేష్ కుమార్ ,రాష్ట్ర బాధ్యులు అనిల్ కుమార్ ,మంజ్య నాయక్, మహేష్ కుమార చారి,చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు సుభాష్ , నర్సింగ్ పాల్గొన్నారు.

## ఎర్రరాయి తరలిస్తున్న వాహనంపై కేసు నమోదు



**న్యాల్ కల్, ఆగస్టు 19, (జనం సాక్షి) :** తెలంగాణ సరిహద్దు నుండి కర్ణాటక ప్రాంతానికి అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తున్న వాహనాన్ని హద్దునూర్ పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం న్యాల్ కల్ మండలంలోని గణేష్ పూర్ గ్రామం నుండి హుస్సెళ్ళి గ్రామ శివారు మీదుగా కర్ణాటకలోని బీదర్ పట్టణానికి తరలిస్తుండగా.. వాహనాన తనిఖీల్లో భాగంగా స్థానిక ఎస్సై సుజిత్, పోలీస్ బృందంతో కలిసి ఎర్రరాయి ట్రాక్టర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసిన అనంతరం తదుపరి చట్ట పరమైన చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా కొనసాగిస్తే కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**రాజాపూర్ , ఆగస్టు 19(జనంసాక్షి) :** మండల కేంద్రంలో బుధవారం ఉదయం జేకే ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులు కొత్తగా పేర్లు నమోదు చేసునుకున్న వారికి, కల్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డిచే పంపిణీ కార్యక్రమం ఉన్నందున మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రేషన్ కార్డు లబ్ధిదారులు, కల్యాణలక్ష్మీ చెక్కుల లబ్ధిదారులు ఉదయం 10 గంటల వరకు జేకే ఫంక్షన్ హాల్‌కు రావాలని తహసీల్దార్ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపినారు.

## నిరుపేద కుటుంబానికి "హెల్పింగ్ హాండ్స్" చేయూత

**చేర్యాల ఆగష్టు 19 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన మెర్గోజు లత ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు మంగళవారం దాతల సహాయం తరపున 50 కిలోల బియ్యంతో పాటు 30 రోజులకు సరిపడా సరుకులను అందజేశారు. హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలం శివకుమార్, ఐత సంపత్ కుమార్, గందె వేణుగోపాల్, శ్రీనివాస్, నర్ర చంద్రబాబు, యాసరేని లక్ష్మీపతి పాల్గొన్నారు.



## పేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**సదాశివపేట ఆగస్ట్ 19(జనం సాక్షి)** అంతర్జాతీయ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఫోటో ,వీడియో గ్రాఫర్ సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ జయచింతన్ ఆధ్వర్యంలో186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం నాడు విజయ్ ఫోటో స్టూడియోలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌర వాధ్యక్షులు బిట్ల రాజు పాల్గొని ఫోటోగ్రఫీ అధినేత లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలలు సమర్పించి సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్స్ అందరూ ఐక్యతతో ఉండి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో నూతన టెక్నాలజీ ప్రకారం కెమెరాలను ఉపయోగిస్తూ ఈవెంట్లు చేయాలన్నారు. ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమని అట్టి సంక్షేమ పథకంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు సభ్యునిగా చేరి ప్రతి ఫోటో గాపర్ల కుటుంబానికి భరోసాగా ఉండాలని,ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్ కి కుటుంబా భరోసా పథకం తప్పనిసరి, రానున్న రోజుల్లో రాష్ట్ర సంఘం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్లందరికీ ఫోటోగ్రాఫర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం కోశాధికారి ఉపాధ్యక్షులు కరుణాకర్, కాషా సంగమేశ్వర్, రుమాండ్ల రాజు , గొల్లపల్లి శ్రీనివాస్, రాఘవేందర్ ,శరత్ ,వీరేశం, అశోక్. మల్లేశం, విజయ్ కుమార్, నరేష్ నాగారం రాము తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలు వర్ధంతి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు వెల్దండ గ్రామ తొలి సర్పంచ్ బిక్కమండ్ల ముత్యాలు 52వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామపంచాయతీ, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, ముత్యాలు విగ్రహం వద్ద తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ముత్యాలు సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆర్యవైశ్య ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ విజేందర్ రెడ్డి కృష్ణారెడ్డి వెంకటయ్య ఎండి హమీద్ ఎండి రషీద్ కురుమిద్ద యాదగిరి జంగిల్ యాదగిరి ఎర్ర శ్రీను మట్ట మధుసూదన్ గౌడ్ తిరుపతి రెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆంజనేయులు రాజయ్య పూరి శివకుమార్ బిక్కుమండ్ల శ్రీనివాసులు తదితారులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



నారాయణపేట పట్టణంలోని 14 వార్డ్ కుమ్మరివాడకు చెందిన కుమ్మరి. జగదీష్ (27) గత కొంత కాలంగా మూత్రపిండాలా(కిడ్ని) వ్యాధితో బాధపడుతూ హైద రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ తప్పనిసరి చేయాలని డాక్టర్లు తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన జగదీశ్ కుటుంబ సభ్యులు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకరాగ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు రూ.2 లక్షల యాభై వేల రూపాయలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. మంగళ వారం సివిఅర్ భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్.వో.సిని అందచేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సలీం,యువజన కాంగ్రెస్ నాయకుడు బండి. అనంద్ పాల్గొన్నారు.

## వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**

**అల్లాదుర్గం ఆగస్ట్ 19 జనంసాక్షి**



మండలంలో బారి వర్షానికి తెగి గండి పడిన అల్లాదుర్గం బట్టికుంట చెరువు, మండలంలోని చిల్వేం పెద్దచెరువు కట్ట కూలిన ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించారు. ఇరిగేషన్ సిబ్బందితో చర్చించిన అధనపు కలెక్టర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో మండల ప్రత్యేకాధికారి కరుణాకర్, ఇరిగేషన్ ఈఈ, ఎంపిడిఓ చంద్ర శేఖర్, తహాశీల్దార్ మల్లయ్య, ఎంపిఓ లింగప్ప, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు

## టిఎల్ఎం మేళాను పరిశీలించిన డిఆర్‌పి

**సంగారెడ్డి, ఆగస్టు 19( జనం సాక్షి )**



రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కోహీర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమీకోన్నత ఉపాధ్యాయుల చేత టి.ఎల్.ఎమ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను నిర్వహించారు. 10 నమూనాలను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ తెలిపారు. టిఎల్ఎం మేళాను డిస్టిక్ రిసోర్స్ పర్సన్ (డిఆర్‌పి) సంతోషమ్మ పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నట్లు తెలిపారు.

## యజమాన్య నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి మృతి

**- సరస్వతి స్కూల్ గుర్తింపు తక్షణమే రద్దు చేయాలి**

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 19 (జనం సాక్షి)**

జిల్లాలో అన్ని ప్రైవేట్ స్కూల్లో బస్సులు రద్దు చేయాలని, ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం వస్తుందనీ, తక్షణమే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్లోపై కఠిన చర్యలు విధించే విధంగా ఫీజులు నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కురువ పుల్లయ్య మాట్లాడుతూ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థిపై బస్సు ఎక్కడం వల్ల స్పాట్లోనే ఆ చిన్న విద్యార్థి వీరేష్ మృతి చెందడం బాధాకరం అన్నారు. తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**న్యాయం చేయాలని నిరసన**

సెనగపల్లెలో విద్యార్థి వీరేష్ మృతి పట్ల పలు ప్రజా సంఘాల నాయకులు రోడ్లపై బైఠాయించారు. మృతి చెందిన విద్యార్థి వీరేష్ కుటుంబానికి న్యాయం జరిగేదాకా తాము ఇక్కడి నుండి కదలమని భీస్మించుకొని కూర్చున్నారు. విషయం తెలిసిన పోలీసుతో అక్కడికి వచ్చి వారికి సర్ది చెప్పినట్లు వివిధ ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న, రామ్మోహన్, క్రాంతి దళ్ నాయకులు నగేష్ పాల్గొన్నారు.

# యూరియా పట్ల అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదు

**- ఉమ్మడి జిల్లా డిసిసిబి అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 19 (జనంసాక్షి)**



యూరియా సరఫరా విషయంలో అన్నదాతలు ఎక్కడ ధైర్యపడవద్దని, ఇప్పటివరకు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 78 పిఏసీఎస్ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని, మరో రెండు రోజుల్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అవుతుందని మహబూబ్నగర్ డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

మంగళవారం యూరియా నిలువలపై వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. కొందరు నాయకులు కావాలని యూరియా లేదని కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మకుండా యూరియా అవసరమన్న రైతన్నలు నేరుగా తనను ఆశ్రయించవచ్చునన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పిఏసీఎస్ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని ఎవరు ఎక్కడ ఇబ్బందులు పడకుండా కావలసినంత యూరియా తీసుకువచ్చునని సూచించారు.



## వైభవంగా పోచమ్మ బోనాలు

**రాజాపూర్, ఆగస్టు 19(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ, రాజాపూర్, కుచ్చర్ కల్, ముదిరెడ్డి పల్లిలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా ప్రజలు నిర్వహించారు. బారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా మహిళలు బోనాలతో ఊరేగింపు గా పోచమ్మ దేవాలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రంగారెడ్డి గూడ గ్రామంలో మాజీ సర్పంచ్ శశికళా రెడ్డి మహిళాలతో పాటు ఊరేగింపు లో పాల్గొనడం జరిగింది. రాజాపూర్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, నరహరి, సత్తయ్య, శ్రీధర్ రెడ్డి తదిరులు బోనాల ఉత్సవంలో పాల్గొన్నారు.

# చల్లంగా చూడు పోచమ్మ తల్లి..



**జడ్చర్ల, ఆగస్టు 19 (జనంసాక్షి):** పోచమ్మ తల్లి చల్లంగా చూడమ్మా అంటూ మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కావేరమ్మపేట, జడ్చర్ల, బాదేపల్లి మహిళలు పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఉన్న పోచమ్మ, బాదేపల్లి పాత బజార్ ఊరకుంట పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు తరలివచ్చారు. దీంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోచమ్మ తల్లికి బోనాలను, నాటు కోళ్లను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు వేర్వేరుగా హాజరై పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపి, పోచమ్మ తల్లి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. బోనాల వేడుకలలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, మహిళలు, యువతి, యువకులు భారీ ఎత్తున పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.

**ఘనంగా పోచమ్మ బోనాలు ఉత్సవాలు**

**లింగాల ఆగస్టు 19, (జనం సాక్షి)**



లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు ఇంటికో బోనం పూజించి. నైవేద్యంతో బోనం ఎత్తుకొని గ్రామంలో బొడ్రాయి దగ్గరికి చేరుకొని అక్కడ ప్రదర్శన నిర్వహించి అక్కడి నుండి లింగమయ్య దగ్గర ప్రదర్శన నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి పోచమ్మ గుడి దగ్గరికి కాలినడకన ఆటపాటలతో సిగం నిండుతూ ఉత్సాహంగా డప్పు చప్పులతో వెళ్లి పోచమ్మ గుడి దగ్గర ప్రదర్శన నిర్వహించి పోచమ్మ కు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు కోడెల వెంకటస్వామి యాదవ్. గుద్దటి సత్యనారాయణ. రఘుపతి యాదవ్. మైల గాని శ్రీనివాస్ యాదవ్ మైలగాని జంగయ్య యాదవ్, సునీల్ యాదవ్. సేవకుల బాలస్వామి. మైల గాని శ్రీనివాస్ యాదవ్. మైలగాని రాజు యాదవ్. కోడెల మల్లయ్య యాదవ్. హనుమంతు యాదవ్.. వెంకట్ స్వామి. దొండల మల్లయ్య యాదవ్. వెంకటయ్య యాదవ్. మైల గాని నరేష్ యాదవ్ ,బాలస్వామి యాదవ్. ఈశ్వరయ్య. గ్రామంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి




**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

**సంగారెడ్డి, ఆగస్టు 19 ( జనం సాక్షి)**
విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల క్యాబినెట్ ఎన్నికల నిర్వహించారు. మొత్తం ఏడు 7 విభాగాలు పోర్ట్ ఫోలియోలలో సుమారు 50 మంది విద్యార్థులు అభ్యర్థులుగా పోటీచేయగా, 7 వతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గల తరగతుల విద్యార్థినీ విద్యార్థులందరూ ఉత్సాహంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి భీమ్ సింగ్, ఎంపీడీవో హరినందన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. మండల విద్యాధికారి భీమ్ సింగ్ ఎన్నికలను ప్రారంభించి మొదటి ఓటు వేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులు ఎన్నికల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మునిపల్లి మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు పాఠశాల అవసరాలు, విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ తత్వం, ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం పెంపొందించే ఈ కార్యక్రమం దారా ఎన్నికల ప్రక్రియ పట్ల విద్యార్థులలో సంపూర్ణ జ్ఞానాన్ని పొందడానికి అవకాశం కల్పించే చక్కటి కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. మల్లిక, ఎన్నికల ప్రక్రియ ఇంచార్జి సిహెచ్ శ్రీలతక్ష్మి ఎండీ. ముబిన్, రూపాదేవి, పోఠశాల ఉపాధ్యాయులు సమక్షంలో ఈ ఎన్నికలు పూర్తి చేశారు. బ్యాలట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగిందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 20న నిర్వహిస్తామని ఎన్నికల నిర్వహకులు తెలిపారు.

## వంతెన వద్ద పోలీసు భద్రత కట్టుదిట్టం చేయాలి



**- డిఎస్పి నరేందర్ గౌడ్**

**చిలప్ చేడ్, ఆగస్టు 19 (జనంసాక్షి):**
మండలంలోని చాముండేశ్వరి మాత గుడి ముందర గల మంజీరా నది చిన్న వంతెన పైన నుండి నీరు ప్రవహిస్తున్నందున, పరిశీలించడానికి తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డితో కలిసి మంగళవారం నాడు మంజీరా వంతెనను సందర్శించారు. ఈ సందర్భంగా నదిలో నీటి మట్టం పెరుగుతూ వంతెనపైకి నీరు ఉప్పొంగే పరిస్థితిని గమనించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సబ్ఇన్స్పెక్టర్ నర్సిములు కు తగిన సూచనలు అందజేశారు.డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వంతెన మార్గంలో ప్రయాణించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వంతెనపై వాహన రాకపోకలను కట్టుదిట్టంగా నియంత్రించాలని ఆదేశించారు. అలాగే స్థానిక ప్రజలకు వరద ముప్పు గురించి అవగాహన కల్పించి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ, రోడ్స్ అలాగే బిల్డింగ్స్ శాఖలతో సమన్వయం చేసి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పహారా కట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డీఎస్పీ నరేందర్ గౌడ్ పోలీసు సిబ్బందిని 24 గంటల పాటు పహారా విధుల్లో ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ జాన్ రెడ్డి, ఎస్సై నర్సింలు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కళలకు జీవం పోస్తూ ముందడుగు

**పాపన్నపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** తాను నడవలేనని బాధపడి ఆగిపోలేదు. అంతరించిపోతున్న కళలకు జీవం పోసేందుకు ముందడుగు వేశాడు ఓ దివ్యాంగుడు. ఉస్మానియా విశ్వవిద్యాల యంలో ఎంఎస్సీ జువాలజీ,ఎంఏ తెలుగు రెండు పీజీలు, మహబూబ్ నగర్ లో బిఎడ్ చదివాడు.అతడే మెదక్ జిల్లా కుర్తివాడ గ్రామానికి చెందిన దేవయ్య.. గ్రామ,మండల విద్యార్థులకు జడకోప్పు,కోలాటం,యోగ్బాప్, చెక్కభజనలో శిక్షణ ఇస్తున్నాడు. వీటికి అవసరమయ్యే సామగ్రిని అతడే కొనుగోలు చేసి సమాజ సేవలో తన వంతుగా సామజిక బాధ్యత వహిస్తున్నాడు. డప్పు వాయించడం, పాటలు పాడడం,వినాయక చవితి,దేవి శరన్నవరాత్రి ఆధ్యాత్మిక ఉత్సవాలలో సైతం కళ ప్రదర్శన చేస్తారు. కళల పట్ల ఆసక్తి ఉన్న వారు చేయూతనిస్తే సామాజిక సేవలో మరింత ముందుకు వెళ్తానని అభిప్రాయ పడ్డారు. ఆయన స్థానిక మండల వనరుల కేంద్రంలో సిఆర్పీగా విధులు నిర్వహిస్తున్నారు.



## బట్టికుంట చెరువును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అల్లాదుర్గం ఆగస్ట్ 19 (జనంసాక్షి )**
మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని బట్టికుంట తెగిపోయిన విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మంగళవారం బట్టికుంట చెరువును ఆ చెరువు వలన ధ్వంసం అయిన రోడ్డును, మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఇరిగేషన్ అధికారులు ముందస్తు చర్యలు లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు,స్థానిక మంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని తెలియజేశారు.వెంటనే ప్రభుత్వం అధికారులు పర్యవేక్షించి చెరువు కుంటని, ధ్వంసం అయిన రోడ్డు ను మరమత్తులు చేయాలని అలాగే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట మండల బి,అర్, ఎస్,పార్టీ అధ్యక్షులు నర్సింలు, మండల మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు అంజి యాదవ్ , మాజీ ఎంపి టి సి దశరథ్, బిఅర్,ఎస్,నాయకులు ,సూర్యకుమార్,మోహన్ రాథోడ్, జలగల్ల రవి, నర్సప్ప పాల్గొన్నారు.

## అట్టహసంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**పాపన్నపేట, ఆగస్టు 19 (జనంసాక్షి) :**
అట్టహాసంగా 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొడ్చన్ పల్లి తండా కమాన్ దగ్గర ఓ స్టూడియో వద్ద లూయిస్ జాక్వెస్ మాండే డాగ్యురే ఫోటోకు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాపన్నపేట ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షుడు మల్లగొని నర్సాగౌడ్, ఉపాధ్యక్షుడు పుర్ర శ్రీకాంత్,దాసరి శ్రీకాంత్,శ్రీనివాస్,రాములు పాల్గొన్నారు .





## కానిస్టేబుల్ స్వామికి ఘన సన్మానం

**- అభినందించిన ఎస్సై, పలువురు ప్రముఖులు**

**చేర్యాల ఆగష్టు 19 (జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని మంగళవారం తెల్లవారు జామున ఓ మహిళా పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి చెరువులో మునిగి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా అదే సమయంలో అటువైపు వెళుతున్న కానిస్టేబుల్ స్వామి వెంటనే గమనించి తన ధైర్య సాహసాలతో ఆ మహిళను ఒడ్డున చేర్చి ప్రాణాలు కాపాడడం పట్ల కానిస్టేబుల్ స్వామిని చేర్యాల ఎస్సై వేముల నవీన్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జహూరద్దీన్, చింతల మల్లేశం ల శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## సింగితం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**రాయికోడ్, ఆగస్టు19, (జనం సాక్షి) :** రాయికోడ్ మండలం సింగితం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ సింగితం, చర్లరాయిపల్లి గ్రామ పంచాయతీ వర్కర్లకు సంబంధించి జీతాలు ఇటీవల స్వాహా చేశాడని ఆరోపణలతో అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు సెక్రెటరీ అనిల్ కుమార్ వర్కర్ల వేతనాలు స్వాహా చేసినట్లు అధికారులు విచారణలో తేలడంతో ఎట్టకేలకు మంగళవారం నాడు ఆయనపై సస్పెన్షన్ వేటువేసింది. ఈ మేరకు సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు డీపీఓ సాయిబాబా ఉత్తర్వులు జారీ చేశారు.గత 20 రోజులుగా ఇటు ఇతరులకు ఇంచార్జి ఇవ్వలేక.. అటు అనిల్ విధులకు హాజరు కాలేక పరారీలో ఉన్నాడు. దీంతో సింగితం గ్రామంలో అభివృద్ధికి కుంటుపడి సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నది.. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన పై వేటు పడింది.

## సెల్ఫీ ఫోటోలు వద్దు : మెదక్ ఎస్పీ



**పాపన్నపేట,ఆగస్టు 19 (జనంసాక్షి) :** నది జలాల వద్ద సెల్ఫీ ఫోటోలు తీసుకోవద్దని మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు జిల్లా ప్రజలకు సూచించారు. మంగళవారం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయాన్ని, వనదుర్గా ప్రాజెక్ట్, పరిసర ప్రాంతాలలో వరద ఉధృతి స్థాయిని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదిలో స్నానాలు చేయవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. అత్యవసర పరిస్థితులలో 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సిబ్బందికీ తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మెదక్ గ్రామీణ సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుంతల మయంగా ముస్త్యాల-మద్దూరు రహదారి

**- పట్టించుకోని ఆర్అండ్ బీ అధికారులు**

**చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 19 :**
చేర్యాల మండలంలోని ముస్త్యాల నుండి మద్దూరు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణం నరక ప్రయంగా మారింది. చిన్నపాటి వర్షాలకే రోడ్లు పాడై అస్తవ్యస్తంగా తయారైంది. ఈ ప్రాంతం మీదుగా చేర్యాల, మద్దూర్, హుస్నాబాద్, జనగామ ప్రాంతాలకు వందలాదిమంది ప్రయాణం చేస్తుంటారు. ఈ రోడ్డు గుంతల మయంగా మారడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డును పున: నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

